క్లుప్తంగా

సింగిల్‌విండో చైర్మన్‌గా చెన్నగోని అంజయ్యగౌడ్

చౌటుప్పల్ : చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ నియమితులయ్యారు. సహకార సంఘాల ట్రిబ్యునల్ కోర్టు తీర్పు మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. సహకార సంఘం ప్రాంగణంలో నిబంధనలకు విరుద్ధంగా గోదాం నిర్మాణం చేయడంతో పాటు జనరల్‌బాడీ సమావేశాలు కోరం లేకుండా నిర్వహించారని బీఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిపై ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు అప్పటి డీసీఓ గత ఏడాది మార్చి 1వ తేదీన దామోదర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ విషయంలో దామోదర్‌రెడ్డి ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా స్టే వచ్చింది. చైర్మన్‌ను తొలగించే అధికారం డీసీఓకు లేదని స్టేలో పేర్కొంది. తిరిగి గురువారం తుది తీర్పు వెలువడింది. చైర్మన్‌ను తొలగించే అధికారం డీసీఓకు ఉందని తీర్పునిచ్చింది. దాంతో సీఈఓ ఎరుకల రమేష్ సమక్షంలో చైర్మన్‌గా చెన్నగోని అంజయ్య గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

ఆలయ కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకలో గల శ్రీ భవాని శంకర స్వామి ఆలయ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ చైర్మన్ గా చెవ్వ భిక్షపతి, వైస్ చైర్మన్‌గా ఖమ్మంపాటి రమేష్, డైరెక్టర్లుగా పొన్నం రమేష్, పాల్వంచ గణేష్, కందుల నరేష్, కోమల్ల మచ్చగిరి, దేశ బోయిన మల్లేష్, బోదాసు బాలరాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నోముల మల్లేష్,కందుల నరేష్,దేశ బోయిన సూర్యనారాయణ,జంగం శంకరయ్య,దేశబోయిన బాలస్వామి, పంతంగి కిష్టయ్య, పంతంగి రాజు, దంతూరి రఘునాథం, రావి శ్రీనివాస్ రెడ్డి,బద్దం నరసింహ, జువ్వగాని సుమన్, సిరికొండ జహంగీర్, కందుల శ్రీను,మహమ్మద్ జానీ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిష్టర్లను తనిఖీ చేశారు. అనంతరం జనవరి నెలకు సంబంధించిన ప్రగతి నివేదికపై ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి చర్చించారు. ఆయనవెంట వైద్యాధికారి వంశీకృష్ణ, సీహెచ్ఓ కరుణాకర్ ఉన్నారు.

కేజీబీవీ..

ఆత్మకూరు(ఎం): మండలం కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాల యాన్ని ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి శుక్రవారం తనఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆయన వెంట ప్రత్యేక అధికారి పద్మ ఉన్నారు.


మంద కృష్ణ మాదిగకు సన్మానం



సన్మానిస్తున్న న్యాయవాదులు

భువనగిరి : పద్మ శ్రీ అవార్డుకు ఎంపికైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ను శుక్రవారం భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్,సీనియర్ న్యాయవాదులు నాగారం అంజయ్య,కలకుంట్ల జయ, విద్యాసాగర్, శ్రీనివాస్, పటేల్, అశోక్, శ్రీధర్, గోదా వెంకటేశం, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

నీళ్లు లేని బావిలో పడిన నక్క



బావిలో ఉన్న నక్క

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామపంచాయతీలోని తుంబావి గ్రామ సమీపంలోని రోడ్డు వెంట ఉన్న నీళ్లు లేని బావిలో ఓ నక్క పడింది. రోడ్డు వెంట వెళ్తున్న గ్రామస్తులు బావిలో పడిన నక్కను చూసి బయటికి తీసే ప్రయత్నం చేశారు. నక్కను బయటకు తీయడం సాధ్యం కాకపోవడంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు నక్క ను బయటికి తీసి వదిలేశారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

గుండాల : గోదావరి జలాలను బిక్కేరు వాగు లోకి నీటి విడుదల చేసినందుకు వదిలినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సుద్దాల బిక్కేరు వాగులో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రవి, వెంకన్న, మల్లయ్య, మధు, తానేష్, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

గుండాల : మండలంలోని వంగాల గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళితవాడలో గ్రామ సభ నిర్వహించారు. దళితవాడలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ అనసూర్య, ఏఎస్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మునావర్, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఇసుక దందా

- బిక్కేరు వాగు నుంచి యథేచ్ఛగా ఇసుక తరలింపు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న యంత్రాంగం
- అడుగంటుతున్న భూగర్భ జలాలు



ఇసుక లోడ్ వెళ్తున్న ట్రాక్టర్

గుండాల : మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. మండల పరిధిలోని బిక్కేరు వాగు నుంచి నిత్యం ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా.. సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇసుక రవాణాను నియంత్రించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులే ఇసుక అక్రమార్కులకు అండగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలోని వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రతిరోజు రాత్రి వేళల్లో 10 నుంచి 15 ట్రాక్టర్ల ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వాగు నుంచి ఇసుకను తరలిస్తుండడంతో వాగు పరివాహక ప్రాంతాల్లో ముున్ముందు సాగు నీటికి ఇబ్బందులు తప్పవని పలువురు రైతులు వాపోతున్నారు. పలుమార్లు రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఇసుక అక్రమ రవాణను అరికట్టాలని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని.. ఒకవేళ తనిఖీలు చేసి ఇసుక వాహనాలను పట్టుకున్న నామమాత్రపు జరిమానాలు విధిస్తూ వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

నాయకులు, అధికారుల అండదండలతో..

మండలంలోని పలు గ్రామాలతో పాటు ఇతర మండలాల్లో ఇసుకకు మంచి డిమాండ్ ఉండడం.. ఒక్కో ట్రిప్పు రూ.5 వేల నుంచి రూ.6 వేల ధర పలుకుతుండడంతో పలువురు ఇసుక అక్రమ రవాణాను ప్రధాన వృత్తిగా పెట్టుకొని దందా సాగిస్తున్నారు. బిక్కేరు వాగు నుంచి రాత్రి వేళల్లో ఇసుకను తోడి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముడుపులు అందుతుండడంతోనే అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోందని పలువురు వాపోతున్నారు. వాగునుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న నామమాత్రపు జరిమానాలు విధిస్తూ వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండలంలోని గ్రామాల నుంచి ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

బండకొత్తపల్లి గ్రామం బిక్కేరు వాగు నుంచి రాత్రి వేళల్లో ఇసుక తరలుతుందని మా దృష్టికి వచ్చింది. పోలీస్ అధికారులు నిఘా పెట్టి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయాలని ఆదేశించాం. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

జలకుమారి, తహసీల్దార్, గుండాల

మార్కండేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు



ప్రదర్శనగా స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న బోగ వంశస్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అఖండ దీపారాధన, విఘ్నేశ్వరస్వామి పూజ, పుణ్యాహవాచనం, పతాకావిష్కరణ, రక్షాబంధనం, నవగ్రహారాధన, కళశపూజ, ఉత్సవమూర్తులకు అభిషేకం, మహాపూజ కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం బోగ వంశస్తులు మేళతాళాలు, కోలాటాలతో ప్రదర్శనగా వచ్చి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, ఉపాధ్యక్షుడు బోగ నర్సింహ, బోగ చంద్రశేఖర్, బోగ స్వామి, బోగ రమేష్, బోగ విజయ్, బోగ కిరణ్‌కుమార్, బోగ రాములు, మధు, బాల నర్సింహ, బస్వలింగం, ఆలయ ధర్మకర్తలి మండలి నాయకులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

రాజాపేట : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. మొదటి స్థానం రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన అభిరామ్, రెండవ స్థానంలో రాజాపేటకు చెందిన బి శరణ్య, మూడవ స్థానం చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన ముంతా జ్‌లు నిలిచారు. వీరికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, ఉపాధ్యాయులు దుడుక జానయ్య, శ్రీనివాసచారి, రాజు, నవీన్, సత్యనంద్ ఉన్నారు.

ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



యాదగిరిగుట్ట : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ కృష్ణ



భువనగిరి : వాహనదారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్సై సంతోష్‌కుమార్

యాదగిరిగుట్ట : ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ అన్నారు. యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు పాఠశాలకు వచ్చే సమయంలో జాగ్రత్తగా రోడ్డును క్రాస్ చేయాలన్నారు. విద్యార్థులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. జెడ్పీ పాఠశాల ఎదుట రింగ్ రోడ్డులో వాహనాలు వేగంగా వస్తున్నదదు విద్యార్థులు రోడ్డు క్రాస్ చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు సీఐ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఐ కృష్ణ పాఠశాల ముందు బారికేడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి, సలీం , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

భువనగిరి : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని భువనగిరి రూరల్ ఎస్సై సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనంతారం గ్రామ సమీపంలోని ఎక్స్ రోడ్డు వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ నష్టం లేకుండా ఉంటుందన్నారు. అనంతరం వాహన దారులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సైదులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. . ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోహెచ్ఎం సురేందర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు గుమిడెల్లి వెంకన్న, పులిపాటి మురళి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామన్నపేట : మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి అలరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ తిరుగుల మల్లికార్జున్ బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'లక్ష డప్పులు-వేల గొంతులు' విజయవంతం చేయాలి



రామన్నపేట : డప్పు ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అడ్డగూడూరు : ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు -వేల గొంతులు ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కో- ఆర్డినేటర్ కందుకూరి సోమన్న అన్నారు. లక్ష డప్పుల వేయి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాలెంల విద్యాసాగర్, మధు, సురేష్ , యాదగిరి,రాజు, వెంకన్న, పరుశురాములు, సైదులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

రామన్నపేట : ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వేల గొంతుకలు.. లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీని నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలు డప్పులు వాయిస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి మల్లయ్య, నోముల చిరంజీవి, నల్ల స్వామి, కొమ్ము శేఖర్, మేడి రాజు, మేడి సాయిబాబు, నోముల విష్ణు, వంగాల మారయ్య, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు సన్మానం

భువనగిరి /భూదాన్‌పోచంపల్లి /ఆలేరురూరల్: : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ల సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, పోచంపల్లి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, మాజీ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామిని , ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య దంపతులను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిలు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పైళ్ల సోమి రెడ్డి

మోత్కూరు : కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన పైళ్ల సోమిరెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్‌లను కలిశారు. తన నియామకానికి సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డీ.సమీర్, నాయకులు నూనెముంతల వెంకటేశ్వర్లు, జినుకల కనకయ్య, మెంట సురేష్ పాల్గొన్నారు.

సుద్దాల అశోక్ తేజకు లలిత శతకం పుస్తకం అందజేత



పుస్తకాన్ని అందజేస్తున్న రాజేశ్వర్

భూదాన్‌పోచంపల్లి : వలిగొండ మండలానికి వచ్చిన ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజను శుక్రవారం పోచంపల్లికి చెందిన కవి వడ్డేపల్లి రాజేశ్వర్ కలిసి తాను రచించిన లలిత శతకం పుస్తకాన్ని బహుకరించారు. సాహిత్య రంగంలో మరింత రాణించాలని రాజేశ్వర్‌ను అభినందించారు.

పాల బిల్లులు చెల్లించాలి

రామన్నపేట : పెండింగ్ పాల బిల్లులను వెంటనే చెల్లించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో జరిగిన పాడి రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మదర్‌డెయిరీ సంస్థ రెండునెలలుగా పాల బిల్లులు చెల్లించకుండా పాడిరైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పాడి రైతులకు బకాయిపడిన రూ. 25 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం మండలకార్యదర్శి వెంకటేశం, సురేందర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, వెంకటేశం, సంజీవరెడ్డి, స్వామి, రశీద్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలని వినతి



భువనగిరి : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



గుండాల : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు చిర్క సురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మాటూరి అనిల్‌గౌడ్, నాగు వినోద్‌కుమార్, శ్రీనివాస్ యాదవ్, మట్ట అంజనేయులు, భూక్య నరేష్‌నాయక్, సతీష్, గణేష్, సిద్దు, ఇస్మాయిల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కమిటీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ కొండల్‌రావుకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, వైజయంతి, డీఎల్ఎస్,పట్నం కపిల్, మేడి కోటేష్, నల్ల మాస సుమ, జనగాం కవిత నర్సింహా చారి, కృష్ణాచారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పింగళి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. అనంతరం తహసీల్దార్ జలకుమారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అవినాశ్‌రెడ్డి, రేణుక, సి.హెచ్.నాగయ్య, మచ్చ వివాకర్‌రెడ్డి, సింగారం సోమరాజు, సురేష్, నరేష్, మధు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణులు

గుండాల : పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తే బాల్యం నుంచి ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాకుపాషాభేగం అన్నారు. శుక్రవారం మండలంలోని అనంతారం అంగన్‌వాడీ కేంద్రం -2లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే పిల్లల, తల్లుల ఆరోగ్యం బాగుంటుందని, తాజా కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు, చిరు ధాన్యాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో అందించే బాలామృతం, పాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. బాలింతలు, గర్భిణులు, పిల్లలు ఎక్కువ మోతాదులో బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు తయారు చేసిన పిండి వంటల ప్రదర్శనను గర్భిణులు, బాలింతలకు చూపిస్తూ అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతం చేశారు. ఆరునెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రేణుక, స్వప్న, సావిత్రి, వీరలక్ష్మి, వాణి, సువర్ణ భాగ్య, మహేశ్వరి, మౌనిక పాల్గొన్నారు.

ఆలయాల్లో సామూహిక కుంకుమార్చన పూజలు



భువనగిరి : స్వర్ణగిరిలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న భక్తులు

భువనగిరి : వాసవీ కన్యక పరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం పూజారి నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, చంద్రశేఖర్, కరుణాకర్, సోమన్న, ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు. పట్టణంలోని స్వర్ణగిరి క్షేత్రంలోని పద్మావతి అమ్మవారికి శుక్రవారం అష్టోత్తర శతనామాలతో విశేష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో సుప్రబాత సేవ, సహస్ర నామార్చన, నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు , భక్తులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ సాయి బాబా,పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో శుక్రవారం ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ కన్యకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించి ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పోకల రజిత, బచ్చు స్వాతి,గజ్జల అరుణ్ జ్యోతి, చీకటిమల్ల పావని, చీకటిమల్ల వీణ, జోగిపర్తి స్వాతి, గౌరిశెట్టి పారిజాత, గట్టు భారతమ్మ, అప్పిశెట్టి జ్యోతి, ములుగు మాధవి పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించాలి

రాజాపేట : మండలలలోని గొలుసుకట్టు చెరువులను గోదావరి జలాలతో నింపి రైతాంగానికి సాగు నీరు అందించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, బీజేపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మేకల రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లగూడెం చెరువును బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. కార్యక్రమంలో కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మెండు భగవాన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, భూక్యా శ్రీను, బూత్ అధ్యక్షుడు గొడుగు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల తొలగింపు

చౌటుప్పల్ : శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన రాజకీయ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలను శుక్రవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీలు తీసేశారు. కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు సహకరించాలని కమిషనర్ కె.నర్సింహ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.



ఫ్లెక్సీలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

దివీస్ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ రూరల్ : దివీస్ సేవలు అభినందనీయమని మాజీ సర్పంచ్‌లు మునుగాల ప్రభాకర్‌రెడ్డి, బాతరాజు సత్యం, బచ్చ రామకృష్ణ అన్నారు. మండలంలోని ఆరెగూడెం, పంతంగి, కాట్రేవు గ్రామాలకు మూసీ జలాల వచ్చేందుకు దివీస్ ఆధ్వర్యంలో తవ్వించిన కాలువల్లో మూసీ జలాలు పారుతుండడంతో శుక్రవారం ఆయా గ్రామాల ప్రజలు కాలువల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దివీస్ జీఎం పెండ్యాల సుధాకర్‌ను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాల మల్లేష్, రైతులు సుర్కంటి ప్రభాకర్ రెడ్డి, కొంతం వెంకట్‌రెడ్డి, జిల్లాల మాసిరెడ్డి, అనంతుల అయిలయ్య, మల్లేష్, గంగనబోయిన ఐలయ్య, పల్లె లింగస్వామి, మునుగాల మల్లారెడ్డి, లింగారెడ్డి, భూపాల్‌రెడ్డి, కొంతం సత్తిరెడ్డి, సప్పిడి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేకల భాస్కర్‌రాయుడుకు నివాళి

మోత్కూరు : మోత్కూరు పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు మేకల భాస్కర్‌రాయుడు (84) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. భాస్కర్‌రాయుడు మృతదేహంపై సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడె చంద్రయ్య ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, పార్టీ పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, నాయకులు తాడూరి లక్ష్మీనర్సయ్య, పోచం కన్నయ్య, బత్తిని శ్రీనివాసులు, నిలిగొండ అశోక్, బోయిని ఉప్పలయ్య, పెండెం వెంకటేశ్వర్లు, గొలుసుల యాదగిరి, గంగదేవి చంద్రయ్య, మానుపాటి సాయిలు, సి.హెచ్.అడివయ్య, బొడ్డుపల్లి మైసయ్య, రేణిగుంట కోటయ్య తదితరులు ఉన్నారు. చిత్ర పటానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మాజీ సర్పంచ్‌లు సూదగాని పాండు, బత్తిని తిరుమలేష్, పాండురంగం, బత్తిని ధర్మయ్య, బత్తిని హన్మంతు, బత్తిని గోపాల్, సోమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సమాధులు కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి

భువనగిరి : సమాధులు కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ పూస ఆంజనేయులుతో పాటు మరి కొంత మంది శుక్రవారం పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. పట్టణంలో తాతానగర్‌లోని శ్మశాన వాటికలోని సమాధులు కూల్చిన వారిపై కఠిన చర్య తీసుకోవాలన్నారు.

డాక్టర్ ఉబ్బు నర్సింహకు సన్మానం

చౌటుప్పల్ : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ వైద్యుడిగా అవార్డు అందుకున్న మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఉబ్బు నర్సింహను శుక్రవారం పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోయ దేవేందర్, ఆరుట్ల లింగస్వామి, బోయ రాము, లింగస్వామి, రవి, నరేష్, నర్సింహ, మహేష్, శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని ఆరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సుంకిశాల పరమేశ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు సీఎన్ రెడ్డి పరామర్శంచి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జినుకల దానయ్య, వేముల నరసింహ, బుర్ర నరసింహ, వేముల రమేష్, బోగారం రామదాసు, గణేషు, రాము,బోగారం యాదయ్య, వెంకటేశ, ఆవుల భిక్షపతి, కృష్ణ పాల్గొన్నారు.

ఫ్రీజర్ అందజేత

మోత్కూరు : మోత్కూరు మండలంలోని పనకబండ గ్రామానికి అయ్యప్ప రైస్‌మిల్ యజమాని మోత్కూరు పట్టణానికి చెందిన సకినాల వెంకటయ్య, ఉమారాణి దంపతులు తమ కుమారుడు శివకుమార్ జ్ఞాపకార్థం డెడ్ బాడీ ఫ్రీజర్‌ను శుక్రవారం అ ందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్

ప్రభుత్వ పాఠశాల స్థలం కబ్జాపై అధికారులకు ఫిర్యాదు



మోత్కూరు : మోత్కూరు మండలం దత్తప్పగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని అదే గ్రామానికి చెందిన డోకోరు వెంకట్‌రెడ్డి బంధువులతో కలిసి కబ్జా చేశారని వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూరు ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ డి.బాలాజీలకు ఫిర్యాదు చేశారు. పాఠశాల ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు స్థలాన్ని కబ్జా చేసిన వెంకట్‌రెడ్డిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు అలసత్వం వహిస్తే ఆందోళనకు దిగుతామన్నారు. బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్, నాయకులు నల్లపోగుల వెంకన్న, లెల్లల బాలనర్సయ్య, నాయిని ఉపేందర్ పాల్గొన్నారు.